క్లుప్తంగా

సీఏ కోర్సుపై అవగాహన

ఆదిలాబాద్‌టౌన్: ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చార్టెడ్ అకౌంట్ (సీఏ) కోర్సుపై శైలేష్ అవగాహన కల్పించారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణ సమీపంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో, పట్టణంలోని ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు కోర్సు గురించి వివరించారు. ఉద్యోగ అవకాశాలు, హోదాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ జలగం అనిత, చంద్రకాంత్, లెక్చరర్లు విజయ్‌గోపాల్, రాజశేఖర్, నర్సింగ్, కృష్ణ, శిల్ప పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

ఆదిలాబాద్: ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం పలువురు బీజేపీ నాయకులు దరఖాస్తు చేసుకుంటున్నారు. శుక్రవారం హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో ఆదిలాబాద్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వకులాభరణం ఆదినాథ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి, బడాల విలాస్ రెడ్డి ఆదిలాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

ఎన్‌సీసీ కేడెట్లకు తైక్వాండో శిక్షణ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఎన్‌సీసీ 32టీ బెటాలియన్ వార్షిక శిబిరంలో కేడెట్లకు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. శుక్రవారం ఆత్మరక్షణ విద్యపై తైక్వాండో కోచ్‌లు అవగాహన కల్పించారు. ఆకతాయిల వేధింపులు, ఆకస్మాత్తుగా జరిగే దాడుల నుంచి తమను తాము రక్షించుకునేలా శిక్షణ అందించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు తేజ్‌సింగ్, శ్రీనివాస్ స్వామి, క్లబ్‌లు వీరేశ్, మాధవి, వనిత రాథోడ్ పాల్గొన్నారు.

వర్ధంతి జయప్రదం చేయండి

ఎదులాపురం: తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమకారిణి చాకలి ఐలమ్మ వర్ధంతిని జయప్రదం చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కాల దత్తు కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మాట్లాడారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల రజక సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 10న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే వర్ధంతి వేడుకలకు రజకులతో పాటు బీసీ కులాల ప్రతినిధులు హాజరు కావాలన్నారు.

ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

ఉట్నూర్‌రూరల్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ దుర్గారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్కెటిపేట్ ఆశ్రమ పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఉచిత న్యాయ సహాయం, ప్రైవేటు ఫిర్యాదు, మోటారు వాహన చట్టం గురించి వివరించారు. అంతకు ముందు వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభాగ్యురాలికి అండగా సాయిసైటీ సభ్యులు

తాంసి: సత్యసాయి సొసైటీ సభ్యులు మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన కేశినేని లక్ష్మి అనే వృద్ధురాలికి అండగా నిలిచారు. గుడిసెలో ఉంటూ.. కాలం వెళ్లదీస్తున్న వృద్ధురాలికి తలకొంత డబ్బులు పోగుచేసి రూ.50 వేలతో తాత్కాలికంగా ఇల్లు నిర్మించారు. ఇంటిని శుక్రవారం గ్రామ సర్పంచ్ అశోక్‌తో కలిసి సభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రఘు, ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, సత్యసాయి సొసైటీ జిల్లా అధ్యక్షుడు నర్సింహ, విలాస్, ప్రవీణ్, విజయబాబు, విజయ్ రెడ్డి, సంజయ్, కళావతి, సారిక పద్మ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన అనిల్‌జాదవ్

ఇచ్చోడ: ఐటీ పురపాలకశాఖ మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ మార్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆశీస్సులతో బోథ్ నియోజకవర్గం ప్రజలు తను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

జీవన వైజ్ఞానిక గ్రంథం భాగవతం

ఇంద్రవెల్లి: భాగవత పారాయణంతో భక్తి, జ్ఞాన, వైరాగ్యాలతో పాటు ముక్తి కూడా లభిస్తుందని, కలియుగంలో భాగవతాన్ని మించిన పారాయణ గ్రంథం లేదని బృందావన్ భాగవతం ఆచార్యులు శివాజీ మహరాజ్ అన్నారు. స్థానిక రాధాకృష్ణ ఆలయంలో శ్రీమద్ భాగవతం పారాయణం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆరో రోజు నిర్వహించిన కార్యక్రమానికి హాజరై భక్తులకు ప్రవచనలు బోధించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ ఆలయ పూజారి రాందాస్ మహరాజ్, గ్రామ పటేల్ మారుతి డోంగ్రె, కేశవ్ ముస్లే, రాందాస్ ముంస్లే, బాబు ముండే, విశ్వనాథ్, చాటే అశోక్, లాహనే సంజీవ్, కేంద్రే బాలాజీ పాల్గొన్నారు.

బీసీబంధు కోసం ఎదురుచూపు

- వెంటనే అందించాలని వేడుకుంటున్న కులవృత్తిదారులు



కులవృత్తి చేసుకుంటున్న నాయీబ్రాహ్మణులు

ఉట్నూర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తిదారులకు అమలు చేస్తున్న బీసీబంధు సాయం అందక అర్హులు ఆందోళన చెందుతున్నారు. బీసీబంధు సాయం అందించాలని అధికారులకు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నారు. బీసీబంధు కింద 15 రకాల కులాల వారు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 713 మందిని ఎంపిక చేశారు. ఇందులో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో 600 మందికి బీసీబంధు సాయం అందించగా.. ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ లబ్ధిదారులతో పాటు కుమురంభీం జిల్లా నార్నూర్ మండలంలో 113 మందికి అందించాల్సి ఉంది. ఇంత వరకు సాయం అందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తు చేసి రెండు నెలలు గడుస్తున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు. వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వం బీసీబంధు కింద లక్ష రూపాయలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బీసీబంధు కింద సాయం అందించాలని కోరుతున్నారు.

సాయం అందజేయాలి



ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న బీసీబంధు పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. ఇతర మండలాల్లో సాయం అందించి తమకు అందించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. కష్టాన్ని నమ్ముకొని జీవిస్తున్న తాము ప్రభుత్వం అందిస్తున్న పథకంతో ఎంతో కొంత ఆసరాగా ఉంటుందని ఆశిస్తున్నాం.

– గర్షకుర్తి వెంకటేశ్, నాయీబ్రాహ్మణ డివిజన్ అధ్యక్షుడు

బీసీబంధు రాలేదు



జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బీసీబంధు చెక్కులను ప్రజాప్రతినిధులు, అధికారులు అందచేశారు. ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ, నార్నూర్ మండలాల్లో ఇంకా పంపిణీ చేయలేదు. అధికారులను అడిగితే తాము సిద్ధం చేసి నిర్మల్ జిల్లాకు పంపించడం జరిగిందని, త్వరలోనే అందజేస్తాం అంటున్నారు.

– రవి, రజక సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి

జాబితాను నిర్మల్‌కు పంపించాం

బీసీబంధు కింద జిల్లా వ్యాప్తంగా 713 మంది కుల వృత్తిదారులను ఎంపిక చేయడం జరిగింది. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో 600 మందికి బీసీ బంధు పథకం కింద చెక్కులు అందచేయడం జరిగింది. మిగిలిన 113 మంది జాబితాను సిద్ధం చేసి నిర్మల్ జిల్లాకు పంపించడం జరిగింది.

– రాజలింగు, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి

తాగునీటికి కటకట

- పట్టించుకోని బల్దియా అధికారులు
- సకాలంలో నీరందక ప్రజల అవస్థలు



ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న మహిళలు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలో తాగునీటికి కటకట ఏర్పడింది. పట్టణానికి గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం మాటేగాంవ్ ఫిల్టర్‌బెడ్‌లో విద్యుత్ తీగలు కాలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో నాలుగు రోజులుగా బల్దియా కుళాయిలకు నీటి సరఫరా కాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన కాలనీల్లో పరిస్థితి కొంత పర్వాలేదనిపించిన మిషన్ భగీరథ నీటిపై ఆధారపడే పేద ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. సమస్య పరిష్కరించాల్సిన అధికారులు తమకు ఏం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో బల్దియా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసినప్పటికీ ప్రజల అవసరాలకు సరిపడ అందలేదు. దీంతో పట్టణంలోని పలు కాలనీల ప్రజలు బిందెలు, డ్రమ్ములు, బకెట్లు రోడ్లపై పెట్టుకుని ట్యాంకర్ ఎప్పుడు వస్తుందా.. అని ఎదురుచూడాల్సి వస్తుంది.

మున్సిపల్‌ను ముట్టడిస్తాం



మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షుడు నగేశ్

ఎదులాపురం: ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలో నెలకొన్న నీటి సమస్య తీర్చాలని, లేదంటే మున్సిపల్‌ను ముట్టడిస్తామని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నగేశ్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మాట్లాడారు. గత ఎనిమిది రోజులుగా పట్టణ ప్రజలకు తాగునీరు అందించడం లేదన్నారు. నీటి సరఫరాలో అంతరాయం గురించి సంబంధిత అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. ఎలాంటి చర్యలు చేట్టకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఈనెల 16లోగా సమస్యను తీర్చకుంటే మున్సిపల్‌ను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రసూల్, ఇలియాస్, నాందేవ్, వెంకన్న, దత్తు, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే నీటి సరఫరాకు అంతరాయం

ఆదిలాబాద్‌రూరల్: ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యంతోనే మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయిందని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ మాదిగ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో మాట్లాడారు. మూడు రోజుల నుంచి ఆదిలాబాద్ పట్టణంతో పాటు జిల్లాలోని పలు గ్రామాలకు తాగునీటి సరఫరా జరగడం లేదన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని తంతోలి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సవారీబంగ్లా షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇదిలా ఉండగా ఆదిలాబాద్ రూరల్ ఎంపీపీ గంద్రత్ రమేశ్ మలేబోరింగాం, అంకాపూర్, చించుఘాట్, రామాయి, రాంపూర్ గ్రామాల్లో జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గూడెలను, తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంద్రత్ రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ మెస్రం పరమేశ్వర్, ఆత్మ చైర్మన్ జిట్ట రమేశ్, రాజు, సెవ్వ జగదీష్, మల్లేశ్, మోతిరాం, సర్పంచ్‌లు, ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావ్, ఎంపీవో ఆనంద్ పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో అభివృద్ధి

ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని భగత్ సింగ్‌నగర్‌లో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల కష్టాలను దూరం చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్ రంజాని, అలాల్ అజయ్, మెట్టు ప్రహ్లాద్, సాజిదోద్దీన్, బుట్టి శివకుమార్, దాసరి రమేశ్, స్వరూప రాణి పాల్గొన్నారు.

కస్తూరిబాలో తీజ్ ఉత్సవాలు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నార్నూర్: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో తీజ్ ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి, సంప్రదాయ నృత్యం చేశారు. ఎస్‌వో హేమబిందు మాట్లాడుతూ.. తరతరాల నుంచి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఈతరం యువతీ, యువకులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, స్వప్న, పంచపూల పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతికి కృషి

కైలాస్‌నగర్: ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 78 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం వంటి ప్రధాన రంగాలకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జహీర్, పట్టణ అధ్యక్షుడు అజయ్, సలీం పాషా, ఇజ్జగిరి నారాయణ, పర్వీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్లు



పార్టీలో చేరిన మహిళలతో కంది శ్రీనివాస్ రెడ్డి

కైలాస్‌నగర్: కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని తాటిగూడ కాలనీకి చెందిన పలువురు మహిళలు కాంగ్రెస్‌లో చేశారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జోగు రామన్న హయాంలో ఆదిలాబాద్ ప్రజలకు అన్యాయం జరిగిందే తప్పా.. ఎలాంటి మేలు జరుగలేదన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ సంతోష్‌రెడ్డి

నేరడిగొండ: ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్ సంతోష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బీఎల్‌వోలు తమ పరిధిలోని ఓటర్లను చేర్చడంతో పాటు మృతి చెందిన వారి ఓట్లను తొలగించాలని సూచించారు. సమావేశంలో డీటీ జగదీశ్వరి, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయి, ఆర్‌ఐ నాగోరావ్, జూనియర్ అసిస్టెంట్ రవికుమార్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: ఓటుహక్కు నమోదు, దాని అవశ్యకత తెలియజేస్తూ.. తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు విద్యా సంస్థల్లో అవగాహన కల్పించారు. ఆర్డీవో స్రవంతి మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి రాథోడ్ రమేశ్, స్వీప్ నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేరడిగొండ: 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు పొందాలని ఏఈఆర్‌వో తుకారాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం, ఓటరు జాబితాలో పేరు నమోదుపై అవగాహన కల్పించారు. అర్హులైన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. బూత్‌స్థాయి అధికారి, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, లెక్చరర్లు బలరాం జాదవ్, సాయి చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ రాజ్ కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పంద్ర జైవంత్ రావు అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ.. భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేది ఎప్పుడు అంటూ.. అధికారుల తీరుపై మండిపడ్డారు. నాగాపూర్ సర్పంచ్ జాదవ్ సునీల్ నాయక్ మాట్లాడుతూ.. రుణమాఫీపై ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఇటీవల ఐటీడీఏ ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావు మృతిచెందడంతో రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతు రాజ్యం కోసం కృషి చేస్తున్నారని మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రైతుల పంట వివరాలను అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించారని తెలిపారు. వ్యవసాయాధికారి రాథోడ్ గణేశ్ మాట్లాడుతూ.. ఉట్నూర్ మండలంలోని 10563 మంది రైతులకు రూ. 21లక్షలు రైతుబంధు పథకం ద్వారా అందించడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు సక్రమంగా సేవలు అందడం లేదని దంతన్‌పల్లి సర్పంచ్ భూమన్న ఆరోపించారు. సమావేశంలో ఎంపీడీవో తిరుమల, ఎంపీవో మహేశ్ కుమార్, ఏపీవో ఈజీఎస్ రజనీకాంత్, వైస్ ఎంపీపీ దావేలూ బాలాజీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలి

బేల: జిల్లాలో పెండింగ్ గొర్రెల యూనిట్లను వెంటనే పంపిణీ చేయాలని వెనుకబడిన ప్రాంతాల, అణగారిన ప్రజల హక్కుల సాధన కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోడం గణేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో గొర్రెల యూనిట్ల కోసం డీడీలు కట్టి ఏడాది అవుతున్నా.. లబ్ధిదారులకు గొర్లు అందలేదన్నారు. సమావేశంలో కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, నాయకులు ఆశన్న యాదవ్, లక్కం రమేశ్, మహేందర్, గౌరే విశాల్, వినోద్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోష్టికాహారం అందించాలి

తాంసి: ప్రతి చిన్నారికి పోష్టికాహారం అందించాలని భీంపూర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముంతాజ్ బేగం అన్నారు. శుక్రవారం భీంపూర్ మండలంలోని బెల్సరీరాంపూర్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు పోష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీల ద్వారా అందించే పోషకాహారాన్ని గర్భిణులు, చిన్నారులు తీసుకునే విధంగా చూడాలని సూపర్‌వైజర్ ముంతాజ్ బేగం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రూప, అంగన్‌వాడీ టీచర్లు గంగుబాయి, లక్ష్మి, సుజాత, సుమిత్ర, నర్మద పాల్గొన్నారు.

ఘనంగా భాషా దినోత్సవం

ఆదిలాబాద్‌టౌన్: కాళోజీ జయంతి సందర్భంగా ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జగ్‌రామ్ అంతర్వేది మాట్లాడుతూ.. తెలంగాణ భాషకు ప్రత్యేక గుర్తింపు లభించిందని, మన అస్తిత్వాన్ని తెలియజేసే భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భాషా పరిరక్షణ చర్యలు అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విజేతగా నిలిచిన విశాల, సుమలతలకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోనూ భాషా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత, లెక్చరర్లు రడాపు సంతోష్ కుమార్, కపిల్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, నర్సింగరావు, అష్రఫ్ అలీ, అనిత, ఆనంద్, రమేశ్, నారాయణ పాల్గొన్నారు.

సమాచారం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ అర్బన్ మండలంలోని సీసీఐ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నమ్రత ఒక ప్రకటనలో తెలిపారు. తిర్పెల్లి, బడ్క మోహాళ, జీఎస్ ఏస్టేట్ ఏరియాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. అలాగే 33 కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ, విద్యుత్ పనుల కారణంగా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. రిమ్స్, కైలాస్ నగర్, ఖానాపూర్, దస్నాపూర్ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని అన్ని వార్డులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేడు హనుమాన్ చాలీసా పారాయణం

బోథ్: మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయంలో శనివారం ఉదయం 10:30 గంటలకు 108 సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భక్తులు తరలిరావాలని కోరారు.

రేపు మేరు సంఘం సమావేశం

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘ భవనంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మేరు సంఘం సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అడహక్ కమిటీ కన్వీనర్ ఎన్నావార్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ల నమోదు, నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల తేదీలను ప్రకటించడం జరుగుతుందన్నారు. మేరు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రేపు పీఆర్టీయూ అధ్యక్ష పదవికి ఎన్నిక

ఆదిలాబాద్‌టౌన్: పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష పదవికి ఆదివారం ఎన్నికలు నిర్వహించనున్నట్లు తాత్కాలిక జిల్లా అధ్యక్షుడు బాల్‌చందర్, ప్రధాన కార్యదర్శి కుడాల రవీందర్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ సంఘ భవనంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు.

రేపు సమావేశం

బోథ్: మండలంలోని మధ్యాహ్నం భోజన కార్మికుల సమావేశాన్ని ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు విజయ కళ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులందరూ హాజరు కావాలని కోరారు. 9 నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు.

సంక్షిప్తం..

ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడిగా సతీశ్

ఉట్నూర్‌రూరల్: కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఉట్నూర్ మండల అధ్యక్షుడిగా సతీశ్‌ను నియమిస్తూ శుక్రవారం నియామక పత్రం అందచేశారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరత్ చౌహాన్, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ సునీల్ జాదవ్, లింగంపల్లి చంద్రయ్య, కలీం, సిరాజ్ పాల్గొన్నారు.

సన్మానం

ఆదిలాబాద్‌రూరల్: ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మైసర్ల జోష్ణ తరోడ పాఠశాల, ఇచ్చోడ జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు బాస లింగన్నలను పద్మశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. బొమ్మ కంటి రమేశ్, చిలుక విలాస్, జిట్ట రమేశ్, ఎం. శ్రీధర్, సత్యనారాయణ, తుమ్మ లచ్చిరాం, మోర ఆశన్న, మోర కిష్టన్న పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: నార్నూర్ మండలంలోని నాగల్‌కొండ నుంచి మాన్కాపూర్ వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ. 2.40 కోట్లు, జగదాంబ దేవి సేవాలాల్ మహరాజ్ మందిరానికి రూ.50 లక్షలను ప్రభుత్వం మంజూరు చేయడంతో నాగల్‌కొండ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జెడ్పీ క్యాంపు కార్యాలయంలో నార్నూర్ ఎంపీటీసీ బాదావత్ కళావతి, గ్రామస్తులు చైర్మన్ జనార్దన్ రాథోడ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులను కలిసి సన్మానించారు.

రాష్ట్రస్థాయి సమావేశంలో దేవేందర్

ఎదులాపురం: హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్ ఏఐటీయూసీ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ఏఐటీయూసీ రాష్ట్ర విస్తృత సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం

బేల: కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్నపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తాక్రే గంభీర్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రజల మద్దతుతో గెలిచి ప్రజాసేవ చేస్తున్న ఎమ్మెల్యే రామన్న గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మధుకర్, సతీష్‌పవార్, ఇంద్రశేఖర్, వైద్య కిషన్ పాల్గొన్నారు.

సీపీఐ అభ్యర్థిని నిలబెడుతాం

బోథ్: రానున్న ఎన్నికలలో సీపీఐ పార్టీ తరపున బోథ్‌లో అభ్యర్థిని బరిలో దించుతామని సీపీఐ నాయకులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అభ్యర్థిని బరిలో నిలిపేందుకు చర్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన్, మండల కార్యదర్శి గోదావరి, సహాయ కార్యదర్శి షేక్ షాకీర్, నరేశ్, భోజన్న పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బోథ్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జీసీడీవో మెస్రం ఛాయ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, సాయినగర్‌లోని గిరిజన ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

పోషకాహారం తీసుకోవాలి

బోథ్: గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని వైద్యురాలు ప్రియాంక అన్నారు. శుక్రవారం మండలంలోని పట్నాపూర్‌లో గర్భిణులు, అంగన్‌వాడీలతో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ సుగుణ, ఏఎన్ఎం కవిత, శోభ, సుశీల పాల్గొన్నారు.